ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 02-12-2025 సంపుటి : 1 సంచిక :166 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి సర్వం సిద్ధం: ఎలాన్ మస్క్

గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ అందించడమే ప్రధాన లక్ష్యం

ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉచితంగా సేవలు అందిస్తామని మస్క్ వెల్లడి



స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తమ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను భారత్‌లో ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు నెట్ కనెక్టివిటీ అందించడమే మిగతా 2లో

## తుఫాన్ బీభత్సం.. 442మంది మృతి

ఇండోనేషియాలో సెన్యార్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది.

భారీ వరదల కారణంగా ఆదేశంలో ఇప్పటి వరకూ 442 మంది మృతి చెందారు. అంతే కాకుండా ప్రధాన రహదారులు దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తమయ్యింది.



ఇండోనేషియాలో సెన్యార్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. భారీ వరదల కారణంగా ఆదేశంలో ఇప్పటి వరకూ 442 మంది మృతి చెందారు. అంతే కాకుండా ప్రధాన రహదారులు దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. విద్యుత్, ఇంటర్నెట్ సేవలు మిగతా 2లో

## రాజీనామా చేసి రాజకీయాలు చేసుకోవచ్చు

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ చేసిన రాజకీయ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి.

ఆయన ఓ సమావేశంలో పాల్గొని..కాపులకు సీఎం పదవి, దళితులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

ఈ వ్యాఖ్యలపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ చేసిన రాజకీయ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఆయన ఓ సమావేశంలో పాల్గొని..కాపులకు సీఎం పదవి, దళితులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆయన సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఒక రాజకీయ నాయకుడిలా మిగతా 2లో

### రైతుల సమస్యలపై పార్లమెంటులో

## గట్టిగా పోరాడాలి

- తుపాను నష్టపరిహారం, కనీస మద్దతు ధర కోసం పట్టుబట్టాలి
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించాలి
- ఉపాధి హామీ కార్డుల తొలగింపు, శాంతిభద్రతల క్షీణతపై గళమెత్తాలి
- వైఎస్సార్‌సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా పోరాటం చేయాలి

పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలపై వైఎస్సార్‌సీపీ ఎంపీలకు ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా పోరాటం చేయాలని ఎంపీలను ఆదేశించారు.

రాష్ట్ర రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

తుపానులతో రైతులు నష్టపోయిన తీరు. పంటలకు గిట్టుబాటు ధరల్లేని అంశాలపై గట్టిగా చర్చించాలన్నారు

"రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై గట్టిగా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలి.

దళారుల చేతిలో దోపిడీకి గురవుతున్న వైనాన్ని సభలో చర్చించాలి.

తమ హయాంలో అమలు చేసిన ఉచిత పంటల బీమాను చంద్రబాబు ప్రభుత్వం నిలిపేయటంపై మాట్లాడాలి.

బీమా లేకపోవడంతో రైతులు నష్టపోవటం, ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందించని వైనాన్ని సభలో చర్చించాలి.

ఈ-క్రాప్ విధానం అమలు చేయకపోవటాన్ని సభ దృష్టికి తీసుకు వెళ్లాలి.




పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలపై వైఎస్సార్‌సీపీ ఎంపీలకు ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా పోరాటం చేయాలని ఎంపీలను ఆదేశించారు. రాష్ట్ర రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మిగతా 2లో

## "వైద్యుల నిర్లక్ష్యం కారణంగా రోగుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు"



- తుని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడి ఘోర నిర్లక్ష్యం
- యువకుడి శరీరంలో బ్లేడ్ వదిలేసి శస్త్రచికిత్స
- విషయం తెలిసి డాక్టర్, నర్సుపై సస్పెన్షన్ వేటు
- వైద్యుల నిర్లక్ష్యాన్ని సహించబోమని మంత్రి సత్యకుమార్ హెచ్చరిక

## గంజాయి బ్యాచ్‌ని పెంచిపోషించినది వైసీపీనే



- గంజాయి బ్యాచ్‌ని పెంచి పోషించినది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు.ల
- సిపిఎం నేత పెంచలయ్య హత్య జరిగి మూడు రోజులు అవుతుంటే ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు కూడా వైసీపీ నేతలు వెళ్లలేదన్నారు.

గంజాయి బ్యాచ్‌ని పెంచి పోషించినది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనేనని మిగతా 2లో

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై

## మేధావులు స్పందించాలి

**వెంకయ్యనాయుడు, జేపీ లాంటి వారు వేదికలపై మాట్లాడాలి**

లేదంటే భవిష్యత్ తరాలకు తీరని నష్టం

ప్రొద్దుటూరులో లక్ష సంతకాలు పూర్తిచేశాం

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

సీఎం చంద్రబాబు చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేధావులు స్పందించకపోతే భవిష్యత్తు తరాలకు తీరని నష్టం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు.



ప్రొద్దుటూరు : సీఎం చంద్రబాబు చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు మిగతా 2లో

### ఏపీలో ప్రతీ నెలా ఒకటో తేదీన

## పండుగ వాతావరణం ఉంటుంది

**జగన్ హయాంలో ఏపీ అస్తవ్యస్థం: మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ హయాంలోని ఐదేళ్లలో ఏపీ అస్తవ్యస్థమైందని విమర్శలు చేశారు.



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మిగతా 2లో

## దేశ భద్రతపై సమగ్ర చర్చ జరగాల్సిందే



- దేశం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే.. కేవలం 15 రోజులు మాత్రమే పార్లమెంటు సమావేశాలు నిర్వహించడం సమంజసం కాదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.
- దేశ భద్రతపై ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చ జరగాలన్నారు.

దేశం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే.. కేవలం 15 రోజులు మాత్రమే పార్లమెంటు సమావేశాలు నిర్వహించడం మిగతా 2లో

### రాహుల్‌గాంధీ స్పందించకుంటే ఆయనకూ

## భాగస్వామ్యం ఉన్నట్లే

- ప్రజల ఆస్తి కాంగ్రెస్‌కు ఏటీఎం
- దీనికి ఒప్పుకోబోమని కేటీఆర్ వెల్లడి
- హిల్ట్‌పి పేరిట కాంగ్రెస్ రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణం

రాహుల్‌కు బహిరంగ లేఖలో కేటీఆర్

రూ.5 లక్షల కోట్ల విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని కాంగ్రెస్‌కు ఏటీఎంగా మారుస్తామంటే ఒప్పుకునేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ సొంతానికి తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని. ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు.

ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండ్రస్టియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్‌పి)ని భారత్‌లోని అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటిగా కేటీఆర్ అభివర్ణించారు.

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసీ మౌనంగా ఉందా?'అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.




రూ.5 లక్షల కోట్ల విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని కాంగ్రెస్‌కు ఏటీఎంగా మారు స్తామంటే ఒప్పుకునేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మిగతా 2లో

### బిహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే

## కాంగ్రెస్ 42% రిజర్వేషన్ల ప్రకటన



- ఫిరాయింపులపై వారిది ఒకటే తీరు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కిషన్‌రెడ్డి ధ్వజం
- ఈ రెండు పార్టీల వల్లే బీసీలకు అన్యాయం

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజాతీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఖరి ఒక్కటేనని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోగా, అలా వచ్చిన కొందరు సిగ్గులేకుండా మంత్రి పదవుల్లో కొనసాగారని మిగతా 2లో

# పేదల సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం: డా. ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1(గాయత్రి వార్తలు )రిపోర్టర్. : రంజిత్**



సూపర్ సిక్స్ పథకాల అమల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ పేదల సేవలో నిమగ్నమైందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. వై. ఉమేష్ రావు అన్నారు.స్థానిక జయరాంరావు వీధిలో దివ్యాంగురాలికి సచివాలయ సిబ్బంది ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇది తన సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ నెలకు గాను మొత్తం 63,25,999 మంది లబ్ధిదారులకు రూ. 2,738.71 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఈ నెలలోనే కొత్తగా 8,190 మందికి పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకోసం అదనంగా రూ. 3.28 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం రూ. 21,280 కోట్లు పెన్షన్ల రూపంలో ప్రజలకు అందజేయడం ఎన్డీయే కూటమి ప్రజా సంకల్ప ప్రభుత్వ గొప్పదనానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఒక్క ఛాన్స్ ఇస్తే సంక్షేమం అభివృద్ధి రెండింటినీ కలసి చూపిస్తానని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత జగన్ రెడ్డి, చివరికి తుగ్లక్ పాలనతో సంక్షేమాన్ని సంకుచితం చేసి, అభివృద్ధిని అటకెక్కించినట్లు డా. ఉమేష్ రావు విమర్శించారు.కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బూత్ ఇన్‌ఛార్జి గాజుల భగత్, నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సంజాకుల మురళీకృష్ణ, మణి, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, గంగనపల్లి రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 01(గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి పట్టణంలో జరిగిన ఏఎస్ఐ చక్రవర్తి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, చిట్టాతూరు బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# పింఛన్ల పంపిణీ కార్యక్రమం జోరుగా

**– ప్రజల సమస్యలు విని భరోసా ఇచ్చిన మురళి నాయుడు**

**తొట్టంబేడు, డిసెంబర్ 01(గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు తొట్టంబేడు మండలంలోని ఇలగనూరు పంచాయతీలో పింఛన్ల పంపిణీ చేపట్టారు.వికలాంగులకు రూ.6000, వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ.4000 చొప్పున పింఛన్లు ప్రభుత్వం అందజేస్తుండటం పట్ల గాలి మురళి నాయుడు ప్రసంశించారు. భర్తకు పింఛను వస్తుండగా ఆయన మరణించిన వెంటనే భార్యకు పింఛను మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.తుఫాన్ పరిస్థితులు ఉన్నప్పటికీ సచివాలయ అధికారులు ఉదయం ఆరు గంటల నుంచే అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం గర్వకారణమని మురళి నాయుడు అభినందించారు. పంపిణీ సమయంలో పింఛన్లు రాకపోయిన లబ్ధిదారులు తమ సమస్యలను వివరించగా, త్వరలోనే కొత్త పింఛన్లు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకయ్య, డిజిటల్ అసిస్టెంట్ సేతు మాధవన్, కొణతనేరి పంచాయతీ కార్యదర్శి చంద్రిక, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు హెచ్చరిక దిత్వా తుఫాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి అప్రమత్తత



**శ్రీకాళహస్తి, ( గాయత్రి వార్తలు )రిపోర్టర్: రంజిత్**

దిత్వా తుఫాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా చెరువులు, వాగులు పొంగిపొర్లుతూ, లోతట్టు ప్రాంతాల్లో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. టూ టౌన్ పరిధిలోని బసవయ్యపాలెం, తెలుగు గంగ కాలువ ప్రాంతాలను సీఐ నాగార్జున రెడ్డి స్వయంగా పరిశీలించి, స్థానికులను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రజలకు సూచించారు. అదనంగా, పోలీసులు సహాయానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజలు ఆదేశాలను పాటించాలనేది ఆయన పిలుపునిచ్చారు

## మంత్రి సత్య ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 01(గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**



తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఇటీవల రెండోసారి శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన రంగినేని చెంచయ్య నాయుడు మంత్రి ని పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు.చైర్మన్ చెంచయ్య నాయుడు కి మంత్రి సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలుపుతూ, దుశ్యాలువాతో సత్కరించారు. రైతులకు మరింత ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే నాని, టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర గ్రీనరీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన సఫీద్‌ను రుయాలో పరామర్శించిన బియ్యపు శ్రీవాణి రెడ్డి

**శ్రీకాళహస్తి (గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి మండలం ఏంపేడు గ్రామ సర్పంచ్ కొండయ్య సోదరుడు ఎం. సఫీద్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాళ్లకు, చేతులకు ఫ్రాక్చర్లు కావడంతో తీవ్ర రక్తస్రావం ఎదుర్కొన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు మరియు స్థానికులు ఆయనను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. సఫీద్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం కోసం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి, వారి అత్తగారు సామాను అనసూయమ్మ రుయా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సఫీద్‌కు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.ఈ సందర్భంగా ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచ్ చంగల్ రాయులు, పార్టీ నాయకులు కేశవులు రెడ్డి, ప్రభు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మంత్రి సత్యప్రసాద్ సమీక్షలో భాగస్వామ్యం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1,(గాయత్రి వార్తలు )రిపోర్టర్ : రంజిత్**



తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా నగరానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరుపతిలో నిర్వహించిన అధికారిక పర్యటన కార్యక్రమాలకు ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై మంత్రి సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పలు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి సూచనలు సమర్పించినట్లు సమాచారం.

# వృద్ధులకు అండగా ఇంటికే వెళ్లి పింఛన్లు అందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1, (గాయత్రి వార్తలు )రిపోర్టర్ : రంజిత్**

ఉరందూరు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా నిర్వహించారు. తుఫాను ప్రభావం కొనసాగుతున్నప్పటికీ, ఏ వృద్ధుడు దివ్యాంగుడు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన తేదీకే పింఛన్లు అందేలా చూసినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,“తుఫాను వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పింఛన్లు సకాలంలో అందించడం సీఎం గారి నిబద్ధతకు నిదర్శనం. ముఖ్యంగా డయాలసిస్ పింఛన్‌ను రూ. 5,000 నుంచి రూ. 10,000కి పెంచి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడమే మా లక్ష్యం” అని తెలిపారు.ఉరందూరు గ్రామంలో పెద్ద సంఖ్యలో పింఛన్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు ఈ కార్యక్రమానికి సహకరించారు



## తీర్థప్రసాదాలతో మంత్రి సత్య ప్రసాద్‌కు స్వాగతం పలికిన చేర్మెన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి,( గాయత్రి వార్తలు ) రిపోర్టర్ : రంజిత్**



తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్ ని శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ప్రత్యేకంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై చైర్మన్ సాయి ప్రసాద్ మంత్రితో చర్చించారు. పర్యటనలో దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

# మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

## టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్



ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది.

# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు

రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్



చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహమాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యువేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు.ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శనమివడం గ్యారంటీ.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డిఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.

## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల

వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్ ?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.

## రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం

అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు.



# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముందు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు.

# పట్టాలకెక్కనున్న జైహనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి



నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృంద నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవా అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.